# పత్రిక ప్రకటన

## మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ లో పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నఅసిస్టెంట్ కం డేటా ఎంట్రీ ఆపరేటర్ 1-పోస్టు, ఐ.సి.పి.ఎస్. మరియు 1.సోషల్ వర్కర్ కం Early Childhood Educator-1 పోస్టు, 2.ఆయా-3 పోస్టులు మరియు 4.చౌకిదార్/ వాచ్ విమెన్ -1 పోస్టు, శిశు గృహ, కర్నూలు ఉద్యోగాలకు (కాంట్రాక్టు) అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్.సి., ఎస్.టి., బి.సి., అభ్యర్థులకు ఐదేళ్ళు, వికలాంగులకు పదేళ్ళు వయస్సు సడలింపు ఉంటుందన్నారు.

అభ్యర్థులు ఈ నెల 25.08.2022 నుండి 01.09.2022 లోగా (పని దినములలో మాత్రమే) ఉదయం 10.30 నుండి సాయంత్రము 5.00 వరకు కలెక్టరేట్ లోని స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ కార్యాలయం, రూమ్ నెం:122,ఒకటవ అంతస్తులో ఉన్న ఐ.సి.డి.యస్ కార్యాలయము నందు దరఖాస్తులు సమర్పించవలెను. విద్యార్హతలు, పూర్తి వివరాల కోసం వెబ్ సైట్ http://kurnool.ap.gov.in// ను పరిశీలించాలన్నారు.

24/8/2022

జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి
మరియు మహిళా సాధికారత అధికారి
కర్నూలు వారి కార్యాలయము

24.8.22

Scanned with OKEN Scanner

## ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

## (మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమశాఖ)

మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమశాఖ కర్నూలు జిల్లా పరిధిలోని ఐ.సి.పి.ఎస్. నందు దిగువ తెలుపబడిన పోస్టులు క్రిందివిధముగా మంజూరు చేయబడినవి. ఈ పోస్టుల నియామకమునకై అర్హులైన అభ్యర్థుల నుండి ధరఖాస్తులు కోరబడుచున్నవి.

| క్రమ సంఖ్య | పోస్టు పేరు | పద్ధతి | మంజూరైన పోస్టులు | రోస్టర్ పాయింట్ | వయస్సు 01.07.2021 నాటికి | నెలసరి పారితోషికము రూ. |
|---|---|---|---|---|---|---|
| 1 | అసిస్టెంట్ కం డేటా ఎంట్రీ ఆపరేటర్,ఐ.సి.పి.ఎస్, కర్నూలు | కాంట్రాక్టు | 1 | వర్తించదు | 21 to 35yrs | 10,000/- |
| 2 | సోషల్ వర్కర్ కం Early Childhood Educator, శిశు గృహ, కర్నూలు | కాంట్రాక్టు | 1 | వర్తించదు | 25 to 35 yrs | 14,000/- |
| 3 | ఆయా, శిశు గృహ, కర్నూలు | కాంట్రాక్టు | 3 | 1)6-VH(W)<br>2)10-BC-B(W)<br>3)11-OC(W) | 21 to no upper age limit | 6000/- |
| 4 | చౌకిదార్/ వాచ్ విమెన్, శిశు గృహ, కర్నూలు | కాంట్రాక్టు | 1 | వర్తించదు | 25 to 50 yrs | 6000/- |

(ఎస్.సి./ఎస్.టి./బి.సి. లకు 5 సం., పి.హెచ్.కు 10 సం.లు అదనము)

అభ్యర్థులు అదనపు పథక సంచాలకులు, జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ, ఒకటవ అంతస్తులో ఉన్న రూమ్ నెం:122, D-Block, ఐ.సి.డి.యస్ కార్యాలయము నందు దరఖాస్తులు సమర్పించవలెను, కర్నూలు (కలెక్టరేట్) వారి కార్యాలయములో ధరఖాస్తు సమర్పించి రశీదు పొందవలెను.

Scanned with OKEN Scanner

అభ్యర్థి తన సొంత చిరునామా గల రెండు కవర్లకు తగిన స్టాంపులు అతికించి దరఖాస్తుకు జతపరచవలెను. అభ్యర్థి యొక్క వివరములు నిర్దిష్ట ఫార్మాట్ లో వ్రాసి ఫోటో అతికించవలెను.

<u>జతపరచవలసిన ధ్రువపత్రములు</u>: 1.విద్యార్హత 2. కులము 3. పుట్టిన తేది 4. నివాస ధ్రువపత్రము 5.పాస్ పోర్టు ఫోటోలు. దరఖాస్తు వెంట ధ్రువపత్రముల జిరాక్స్ కాపీలను (గెజిటెడ్ అధికారిచే సంతకం చేయించి) జతపరిచి, కార్యాలయపు పనిదినములలో అదనపు పథక సంచాలకులు, జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ, కర్నూలు తేది:01.09.2022 సాయంత్రము 5.00 గంటల లోపల సమర్పించవలెను.

విద్యార్హతలు మరియు మిగతా వివరములు కొరకు కర్నూలు వెబ్ సైట్
http://kurnool.ap.gov.in ను గమనించగలరు.

**శ్రీమతి.కే.యల్.ర్.కే.కుమారి**
జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి
మరియు మహిళా సాధికారత అధికారి
కర్నూలు వారి కార్యాలయము

శ్రీ.పి.కోటేశ్వర రావు
అధ్యక్షులు/జిల్లా కలెక్టర్
జిల్లా స్థాయి ఎంపిక కమిటి,
కర్నూలు జిల్లా.

Scanned with OKEN Scanner